# కేసీఆర్ వెంటే మేమంతా..



జగిత్యాల రూరల్ : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సంజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న జైనపురం రాజేందర్

- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం
- గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచన

జగిత్యాల రూరల్, నవంబర్ 6: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సీఎం కేసీఆర్ వెంటే మేమంతా అంటూ వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట గ్రామానికి చెందిన ఉప్పులేటి కిశోర్‌తో పాటు అతడి మిత్రులు 30 మంది వరకు బీఆర్ఎస్ నాయకుడు దావ సురేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. రాష్ట్రం లో విద్యా, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని చెప్పారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా కృషి చేసి పార్టీపి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్, వాసిల వెంకటేశ్వర్లు, శాంతపు రావు, పార్టీ మండలాధ్యక్షుడు బాల ముకుందం, ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 6: పట్టణంలోని 29 వ వార్డుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు జైనాపురం రాజేందర్ సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు దామోదర్‌రావు, బాలె శంకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జంగిలి రాజేశ్, పెండ్యాల లింగం, ఆరె హన్మంతు, టౌన్ యూత్ సెక్రటరీ శ్రీకాంత్ టిల్లు, జైనపుర భీమ్, దండవేణి మనోహర్, కుక్కల భీంరాజ్, జంగిలి జలంధర్, చెన్నవేణి శివ, తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్‌కు హమాలీల మద్దతు

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 6: పట్టణ హమాలీ సంఘం నాయకులు జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు మద్దతు తెలిపారు. మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో సంజయ్ కుమార్‌ను కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో మీ వెంటే ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హమాలీ సంఘం మద్దతు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యేగా గెలవకముందే పేదల పక్షాన ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పేదలకు మరింత సాయం చేసే అవకాశం లభించిందన్నారు. జగిత్యాల పట్టణంలో గూడు లేని 3700 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చామని, ఇంకా 800 ఇండ్లు మిగిలి ఉన్నాయని, అర్హులైన వారికి అందిస్తామన్నారు. ఏండ్లుగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌ను వినియోగంలోకి తెచ్చామని, బిట్ బజార్‌లో, చల్‌గల్‌లో వ్యవసాయ మార్కెట్‌కు ఆధునీకరించామని వివరించారు. దీంతో హమాలీలకు కూడా ఉపాధి పెరిగిందన్నారు. గతంలో లారీ యజమానులకు జీవన్ రెడ్డి ఉత్తుత్తి కాగితాన్ని ఇచ్చి స్థలాన్ని ఇచ్చామని చెప్పారని, కానీ తాను అలా చేయలేదని, కలెక్టర్ సంతకంతో సంఘ భవనానికి ప్రొసీడింగ్ పత్రం ఇచ్చామని, హమాలీ సంఘ భవనానికి జిల్లా కేంద్రంలో స్థలాన్ని ఇచ్చామని, భవనాన్ని కూడా త్వరలో కట్టిస్తామని హామీ ఇచ్చారు. రైతు బీమా తరహాలోనే పేదలకు త్వరలో కేసీఆర్ బీమా పథకం ద్వారా రూ. 5 లక్షల ఉచిత బీమా కల్పిస్తామని, ప్రతి పేద మహిళకు ప్రతినెలా రూ.3 వేళ పెన్షన్ ఇస్తామని, ఇప్పుడున్న ఆసరా పెన్షన్ ను రూ.5 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ ముస్కు నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్‌రావు, ఆరుముల్ల పవన్, ఎల్‌జీ రమేశ్, తిరుమలయ్య, కొమురయ్య, రాజమల్లు పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

## జనం ప్రభంజనం.. ఆడియో గీతం ఆవిష్కరణ

### 34 వార్డు అభివృద్ధిపై పాటను రూపొందించిన కౌన్సిలర్

జగిత్యాల అర్బన్, నవంబర్ 6: పట్టణంలోని 34వ వార్డులో జరిగిన అభివృద్ధి వార్డు కౌన్సిలర్ రూపొందించిన జన ప్రభంజనం అనే ఆడియో గీతాన్ని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సోమవారం మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. 2020 సంవత్సరం నుంచి 34వ వార్డులో సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, కేటాయించిన నిధులు, వార్డు ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, 2023 ఎన్నికల మ్యానిఫెస్టో తదితర అంశాలతో వార్డు కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు ఆడియో గీతాన్ని రూపొందించగా, సంజయ్‌కుమార్ పాట సీడీని ఆవిష్కరించి కౌన్సిలర్‌ను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు కత్తురోజు గిరి, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

జగిత్యాల పట్టణ ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు బోరగల్ల నాగరాజు ఆధ్వర్యంలో 30 మంది ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డీజిల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు తొలిప్రేమ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 6: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలు, మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశిష్
- రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం




మాట్లాడుతున్న షీల్ ఆశిష్, పాల్గొన్న అధికారులు

జగిత్యాల, నవంబర్ 6: ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధ్యతతో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని, ఎన్నికలకు సంబంధించిన రూల్స్, నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని, అంతకంటే మించితే డిస్‌క్వాలీఫై అవుతారని పేర్కొపారు. సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే 7780137501 లేదా expenditure ob-server.jagtial@gmail.com తెలియజేయాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, సీ విజిల్‌పై జిల్లాలో స్వీప్ కార్యక్రమం కింద ప్రచారం నిర్వహించామని, జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, యువతకు ఆప్‌పై అవగాహన కల్పించి సుమారు 15 వేల మంది సివిజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. అంతకు ముందు జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర, అదనపు ఎస్పీ ప్రభాకర్, ఇతర శాఖల అధికారులు, నోడల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 6: పట్టణంలోని 28వ వార్డుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గోగికార్ భరత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మిర్యాల్కర్ లింగేశ్వర్ వారి అనుచరులు 30 మందితో కలిసి సోమవారం మోతెలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మావతి-పవన్, పంబాల రామ్‌కుమార్, నాయకులు భూమన్న, కోయల్‌కార్ గణేశ్, శివ, నరేశ్, రాజన్న, కృష్ణ, ఆనందరావు, ఒల్లెం మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వారికే ఓటెయ్యండి

- జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సతీమణి రాధిక
- అల్లీపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ వసంత, ఎమ్మెల్యే సతీమణి రాధిక

రాయికల్, నవంబర్ 6: బీఆర్ఎస్ అంటే అభివృద్ధి.. కేసీఆర్ అంటే భరోసా అని, ప్రజలు ఎన్నికల సమయంలో ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీకి ఓటు వేయాలని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేశ్ అన్నారు. అల్లీపూర్ గ్రామంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా సోమవారం దావ వసంత ఎమ్మెల్యే సతీమణి రాధికతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్తూ సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే దళిత సంఘాల ఆధ్వర్యంలో అల్లీపూర్ గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లేశ్, ప్యాక్స్ చైర్మన్ రాజలింగం, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేశ్, మండల కోఆప్షన్ సభ్యుడు ముఖీద్, రైతు బంధు సమితి కన్వీనర్ సత్యం, గ్రామాధ్యక్షుడు రత్నాకర్ రావు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మహేశ్, ఏఎంసీ డైరెక్టర్ సాయిరెడ్డి, మండల యూత్ నాయకులు జగదీశ్, అల్లీపూర్ గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు రాము, సాయికుమార్, శ్రావణ్, చింటు, నరేశ్, బోధనపు మహేశ్, రాము, మారంపెల్లి సాయి కూమర్, జన గోపి, నేరటి శ్రీనివాస్, పీ శివకుమర్, వేల్పుల ప్రవీణ్, బసమళ్ల సురేశ్, బోధనపు జగదీశ్, బోధనపు మహేశ్, జాగిరి ప్రశాంత్, మ్యాకల రాజేశ్, చెలిమెల మల్లేశ్, లింగపెల్లి సుభాష్, సందెల విక్రమ్, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం

జగిత్యాల, నవంబర్ 6: జిల్లా కేంద్రంలోని జ్యోతి హై స్కూల్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు సోమవారం నిర్వహించారు. పోటీలను జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మోర సుమన్, జ్యోతి హై స్కూల్ డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు, జిల్లా కిక్ బాక్సింగ్ చాంపియన్ జనరల్ సెక్రటరీ రామాంజనేయులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పోటీలకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పాఠశాలల నుంచి 250కి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 9, 10 తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ట్రేజరర్ సంతోష్, మానస స్కూల్ డైరెక్టర్ రజిత, రిఫరీలు పాల్గొన్నారు.